LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో ప్రారంభించబడిన శాంతీలాల్ సాంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్

*అత్యుత్తమ సంస్థ మరియు ఒక ప్రపంచ వనరుల కేంద్రం*

*ప్రారంభించిన భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎన్ వి రమణ &*

*భారత ప్రభుత్వ జాతీయ విజ్ఞాన అధ్యక్షులు ప్రొఫెసర్ పార్థ ప్రతిమ్ మజుందార్*

నవంబర్ 13, 2022, హైదరాబాద్: ఒక అత్యుత్తమ శ్రేణి సంస్థ మరియు ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం అయిన **శాంతీలాల్ సాంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్** 2022 నవంబర్ 12వ తేదీన **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ)లో భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్ వి రమణ మరియు భారత ప్రభుత్వ జాతీయ విజ్ఞాన అధ్యక్షులు ప్రొఫెసర్ పార్థ ప్రతిమ్ మజుందార్** లచే ప్రారంభించబడింది. **శాంతీలాల్ సాంఘ్వీ ఫౌండేషన్** అందించిన మద్దతుకు గుర్తుగా ఎల్విపిఇఐలోని కార్నియా ఇన్స్టిట్యూటుకు 'శాంతీలాల్ సాంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్' అని పేరుపెట్టబడింది. శాంతీలాల్ సాంఘ్వీ ఫౌండేషన్ డైరెక్టర్ **శ్రీ దిలీప్ సాంఘ్వీ**, మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సీనియర్ నాయకత్వ బృందం సమక్షంలో కేంద్రం ప్రారంభించబడింది.

**తరచుగా కంటి గవాక్షం అనబడే కార్నియా కంటి ముందున్న ఒక స్పష్టమైన పారదర్శక పొర.** మంచిచూపుకు ఒక స్పష్టమైన మరియు ఆరోగ్యవంతమైన కార్నియా తప్పనిసరి. దానికి ఒక అపారదర్శకత అభివృద్ధిచెందినా లేదా వాపు వచ్చినా లేదా హాని జరిగినా, తగినంత కాంతి కంటిలోనికి ప్రవేశించక, దృష్టి అస్పష్టమవుతుంది. ఈ స్థితులకు సాధారణ కారణాలు గాయాలు, కంటి ఇన్ఫెక్షన్లు, వంశానుగత రుగ్మతలు మరియు శుక్ల శస్త్రచికిత్సవలన తలెత్తిన గణనీయమైన దృష్టి వైకల్యానికి దారితీసే సమస్యలు. ఇది కంటి ప్రధాన భాగంలో ఉండటంవలన, గాయాలకు మరియు ఇన్ఫెక్షన్లకు దారితీయగలదు.

**భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంధత్వానికి మరియు దృష్టి వైకల్యానికి కార్నియాల వ్యాధులు ఒక ప్రధాన కారణం.** భారతదేశంలోని 10 మిలియన్ల అంధులలో, 2 మిలియన్లకు పైగా భారతీయులు కార్నియల్ అంధత్వం బారిన పడ్డారు, 60% 12 ఏళ్లలోపువారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని శాంతిలాల్ సాంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ & ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ డా ప్రవీణ్ వడ్డవల్లి** మాట్లాడుతూ: "శాంతిలాల్ సాంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ ఎల్విపిఇఐలో ఒక అంతర్భాగం. కార్నియా సమస్యలు మరియు ఫలితంగా జరిగిన దృష్టిహానిని పరిష్కరించడానికి ఒక సమగ్ర విధానాన్ని తీసుకోవడం ద్వారా నివారించదగిన కార్నియల్ అంధత్వాన్ని నివారించడంపై దృష్టి కేంద్రీకరించబడింది. శాంతిలాల్ సాంఘ్వీ

కార్నియా ఇన్‌స్టిట్యూట్ దృష్టి కార్నియల్ వ్యాధుల వల్ల వచ్చే కంటి సమస్యలకు తగిన చికిత్సను అందుబాటులో ఉంచడం. ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రంగా ఊహించబడుతూ, ఇది కంటి సంరక్షణ యొక్క అన్ని స్థాయిలలో రోగుల సంరక్షణపై మాత్రమే కాకుండా, ఎల్విపిఇఐ వ్యవస్థద్వారా నేరుగా మరియు ఇతర కంటి ఆరోగ్య సంరక్షణ సంస్థల భాగస్వామ్యం మరియు సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా ప్రత్యక్షంగా జ్ఞానాన్ని సృష్టించడం మరియు వ్యాప్తి చేయడంపై దృష్టి సారిస్తుంది," అన్నారు.

వార్షికంగా, 260+ కేంద్రాల ఎల్విపిఇఐ వ్యవస్థ అంతటా, వివిధ కార్నియల్ కంటి సమస్యలకై 50,000కు పైగా రోగులు పరీక్షించబడ్డారు, 18,000 కార్నియల్ శస్త్రచికిత్సలు చేయబడ్డాయి. ఈ సేవలలో 50% పైగా సంరక్షణ క్లిష్టతతో సంబంధం లేకుండా నిరుపేద రోగులకు పూర్తిగా ఉచితంగా ఇవ్వబడ్డాయి.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్** "వారి ఉదార మద్దతుకు శ్రీ దిలీప్ సాంఘ్వీ మరియు వారి కుటుంబానికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ భాగస్వామ్యంతో అధునాతన మరియు నిస్పక్షపాతమైన కార్నియల్ కంటి సంరక్షణా సేవలను అందరికీ అందుబాటులో మరియు సరసంగా చేస్తూ సమాజాల ముంగిటికి తీసుకురావడానికి మేము మా సేవలను పెంచుతాము. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో ఈ మైలురాయి కార్యక్రమంలో పాల్గొంటున్న భారత పూర్వ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్ వి రమణ మరియు భారత ప్రభుత్వ జాతీయ విజ్ఞాన అధ్యక్షులు ప్రొఫెసర్ పార్థ ప్రతిమ్ మజుందార్ లకుకూడా మా హృదయపూర్వక ధన్యవాదాలు," అని అన్నారు.

భాగస్వామ్యంపై స్పందిస్తూ **శాంతిలాల్ సాంఘ్వీ ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీ దిలీప్ సంఘ్వీ** "శాంతిలాల్ సాంఘ్వీ ఫౌండేషన్ భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ మరియు అందుబాటు సంబంధిత సవాళ్లను పరిష్కరించే దిశలో పనిచేస్తున్నది. ఎల్విపిఇఐతో భాగస్వామ్యం మాకెంతో సంతోషదాయకం. కార్నియల్ అంధత్వ నిర్వహణ మరియు మెరుగైన దృష్టి మరియు మెరుగైన జీవననాణ్యతతో రోగులకు సహాయపడటంలో వారి ప్రయత్నంలో వారికి మేము సహకరిస్తాము," అన్నారు.

**అత్యుత్తమ శ్రేణి కేంద్రం మరియు అంతర్జాతీయ వనరుల కేంద్రం:** అన్ని అంధత్వ మరియు దృష్టి వైకల్య ప్రధాన రూపాలను జాతీయ మరియు ప్రపంచ స్థాయిలలో నియంత్రించడానికి, ఎల్విపిఇఐ వ్యూహాత్మక కేంద్రీకరణలలో ఒకటి అత్యుత్తమ శ్రేణి కేంద్రాలను అభివృద్ధిచేయడం. ఈ కేంద్రాలు అతి మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవారితోసహా సమాజాలకు నాణ్యమైన నేత్ర సంరక్షణా సేవలను అందుబాటులో ఉంచే దిశలో కృషి చేయడమేకాక, 'ప్రపంచవ్యాప్త వనరుల కేంద్రాల' అనుసంధానిత వ్యవస్థను రూపొందించడంపై, తరువాత నివారణ మరియు చికిత్సా వ్యూహాలు, మానవ వనరుల అభివృద్ధి మరియు పరిశోధనలను ఉపయోగిస్తూ 'ప్రాంతీయ కేంద్రాల' అభివృద్ధిపై దృష్టి పెడతాయికూడా. ఎల్విపిఇఐలోని అత్యుత్తమ శ్రేణి కేంద్రాలు కార్నియా సంబంధిత కంటివ్యాధులు, కంటి కాన్సరు, పిల్లల కంటి సంరక్షణ, వృద్ధుల కంటి సంరక్షణ మరియు దృష్టి పునరావాసాలను ఆవరిస్తాయి మరియు అనేక ప్రత్యేక అత్యుత్తమ శ్రేణి కేంద్రాలుకూడా వృద్ధిచెందుతున్నాయి.

LVPEI

So that all may see

L V Prasad Eye Institute

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 260+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.